# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

**పత్రికా ప్రకటన**

**మే, 2022**

**కోబాడ్ ఘాండీ రాసిన 'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం-ఎ ప్రిజన్ మెమాయిర్'కు జవాబు విడుదల**

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ కోబాడ్ ఘాండీ రాసిన 'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం-ఎ ప్రిజన్ మెమాయిర్'కు జవాబు విడుదల చేస్తున్నది.

2009 చివరిలో అరెస్టు అయ్యే నాటికి కోబాడ్ పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరోలలో సభ్యుడు. అరెస్టు అయిన నాటి నుంచి తాను సీసీ, పీబీలలో సభ్యుడిని కానని చెబుతూ వస్తున్నాడు. 2013లో జైలు నుంచి 'క్వశ్చన్స్ ఆఫ్ ఫ్రీడం ఎండ్ పీపుల్స్ ఇమాన్సిపేషన్' పేరుతో రాసిన వ్యాసాలు 'మెయిన్‌స్ట్రీం' పత్రికలో ప్రచురితమయ్యాయి. ఈ వ్యాసాలలో తాను అప్పటి వరకు ఆచరిస్తూ వస్తున్న సిద్ధాంతాన్ని, రాజకీయాలను, విప్లవాన్ని నిరాకరిస్తూ వచ్చాడు. పార్టీ నిర్మాణ సూత్రం అయిన కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని పాటించి కేంద్ర కమిటీ ఇంత వరకు అతను కలుస్తాడని, లేదా లేఖ రాయాలని ఎదురు చూసింది.

అయితే, 2019 విడుదల అయిన తరువాత కోబాడ్ పార్టీని సంప్రతించకుండా, తెలియజేయకుండా ఈ పుస్తకం రాశాడు. ఈ పుస్తకం మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంతాన్ని, పార్టీ రాజకీయ-సైనిక పంథాను, పార్టీ అనుసరించే మౌలిక విలువలనూ పూర్తిగా వ్యతిరేకించింది. ఇది పార్టీ నిర్మాణ సూత్రాల తీవ్ర ఉల్లంఘన.

ఈ పరిణామాల రీత్యా సీసీ నిర్ణయించి, కోబాడ్ ఘాండీని బహిష్కరిస్తూ 2021 నవంబర్ 19వ తేదీన పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో పేర్కొన్న విధంగా ఇప్పుడు హిందీ, ఇంగ్లీషు, తెలుగు భాషలలో ఈ పుస్తకానికి జవాబు విడుదల చేస్తున్నది.

Abhay

**అభయ్**
**అధికార ప్రతినిధి**
**కేంద్ర కమిటీ**